# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 28-10-2025 పేజీలు : 10




## పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఏనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

**వరంగల్ సిటీ, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ లోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి కొండా సురేఖ ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండవ అతి పెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషదాయ కమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దిగంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళు_న్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు.

మిగతా 3లో...

### 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# వెంటనే ఓపెన్ చేయాలి

- అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హనుమకొండ, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి , ధాన్యం, మొక్కజొన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.



మిగతా 7లో...



## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన

- బాలికలు ఉన్నత చదువులు చదవాలి
- బాలికల కోసమే కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఏర్పాటు
- పదవ తరగతి పరీక్షలలో జిల్లాను మొదటిస్థానంలో నిలిచేలా కృషి చేయాలి
- పంచాయతీ రాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

మిగతా 4లో...



## పట్టణ సుందరీకరణ నా లక్ష్యం

గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో పరకాల వెనుక బడింది

పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

మిగతా 6లో...

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి-ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దు -రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు**

**తేమశాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని విక్రయించుకోవాలి**

**ధాన్యాన్ని తూకం చేసిన 48 గంటలలో రైతులకు డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుంది**

**రాయపర్తి అక్టోబర్ 27 ప్రజా జ్యోతిః**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని మొట్టమొదటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండలంలోని కొలన్ పెల్లి , కొండూరు ,జతురం తండా, రాయపర్తి, మైలారం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారులతో కలిసి టెంకాయలను కోట్టి సోమవారం ప్రారంభించారు. అనంతరం మైలారం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రమును మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యాన్ని తేమ లేకుండా విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా తూకం వేసిన 48 గంటల లోపల రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని 17% లోపల తేమ ఉండేట్లుగా కేంద్రాలకు పంపించాలన్నారు. హార్వెస్టర్ యజమానులు డ్రైవర్లు ఆర్పిఎంను 18 నుంచి 20 లోపు పెట్టాలని తెలిపారు, తాలు లేని నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించుకుని లబ్ధి పొందాలని కోరారు. వరి ధాన్యానికి మద్దతు ధర 2389 ఇవ్వడం జరుగుతుంది అని రెండవ గ్రేడు ధాన్యానికి 2369 మద్దతు ధర ఇవ్వడం జరుగుతున్నదనే తెలిపారు. దేశంలోనే ఒకేసారి రుణమాఫీ చేసిన ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు రైతు పండించిన ధరకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన గుర్తు చేశారు. అనంతరం డిఆర్డిఓ రామ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం విక్రయ కేంద్రాలలోనే విక్రయించుకొని లబ్ధి పొందాలని అన్నారు. రైతులకు ఇబ్బందులు జరగకుండా హార్వెస్టర్



యజమానులు డ్రైవర్లు సహకరించాలని ఆర్ పి ఏం ను 18 నుండి 20 మధ్యలో పెట్టి కోతలు చేపట్టాలన్నారు. పూర్తిగా ఎండించిన ధాన్యాన్ని విక్రయించినట్లయితే తాలు , తరుగు తీయడం జరగదు అన్నారు. రైతుకు ధాన్యం కాంట్రా పెట్టిన 48 గంటల లోపు రైతుల ఖాతాలలో బోనస్తో పాటు డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. కేంద్రాలలో రైతులను ఇబ్బంది పెడితే చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు టోల్ ఫ్రీ నెంబర్ కు సమస్యలు ఎదురైతే ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రామ్ రెడ్డి, డీసీఎస్ఓ కృష్ణయ్య, డి ఎం సివిల్ సప్లైసు సంధ్యారాణి, డిపిఎం దాసు, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, ఏపిఓ కుమార్, ఏపీఎంరవీందర్, పంచాయతీ కార్యదర్శి, ఐకేపీ సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్, పాలకుర్తి సమ్మేళ సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచారి,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ ,మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాశీనాథం, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ముందడుగు ఇందిరా మహిళా శక్తి పథకం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :**
రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ లను జిల్లాలో స్వయం సహాయక సభ్యులు విజయవంతంగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జనగాం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను అలాగే కలెక్టరేట్ బయట పెట్టిన మిల్క్ పార్లర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం చేయూత అందిస్తోందన్నారు. ఇది ఒక సువర్ణ అవకాశామని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ లను ఎస్ హెచ్ జి సభ్యులు విజయవంతంగా నిర్వహిస్తున్నారని బయట షాప్ లతో పోలిస్తే వనిత టీ స్టాల్ పైన ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు. దీన్ని ఇలాగే నిలబెట్టుకోవాలని రోజు రోజుకి వ్యాపారం బాగా అభివృద్ధి అయ్యేలా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. నిత్యం టీ స్టాల్ పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని, రుచికరమైన టీ ని వినియోగదారులకు అందించాలన్నారు. మున్ముందు విభిన్నమైన వ్యాపారాలను చేపట్టే విధంగా స్వయం సహాయక సభ్యులు ముందుకు రావాలన్నారు. వడ్లకొండ గ్రామంలోని ఓం సాయి సంఘ సభ్యురాలు స్రవంతి 2 లక్షల 50 వేల రూపాయలతో వనితా టీ స్టాల్ ను, చీటకోడూరు లోని కస్తూరి స్వయం సహాయక సభ్యురాలు విజయలక్ష్మి 2 లక్షల 50 వేల బ్యాంకు లింకేజి ఋణలతో మిల్క్ పార్లరను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వసంత అడిషనల్ డిఆర్డిఓ, డిపిఎం లు, ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోగా లావణ్య బాధ్యతలు స్వీకరణ

**తరిగొప్పుల అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :**తరిగొప్పుల నూతన ఎంపీడీవోగా



బోజనపల్లి లావణ్య బాధ్యతలు స్వీకరించారు.గ్రూప్ వన్ నోటిఫికేషన్ లో భాగంగా ఎంపికై తొలుత తరిగొప్పుల మండలానికి ఎంపీడీవో గా లావణ్య నియామకం కావడంతో సోమవారం రోజున మండల ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించింది.ఈ సందర్భంగా మండల కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు.ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడానికి అందరూ కలసికట్టుగా పనిచేయాలని ఎంపీడీవో లావణ్య సూచించారు.మండల అభివృద్ధి దిశగా సమిష్టి కృషి అవసరమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## లక్కీడ్రా ద్వారా మద్యం షాపుల కేటాయింపు పూర్తి

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :** 2025 - 27




సంవత్సరానికి గాను జనగామ జిల్లాకు సంబంధించిన మొత్తం (50) మద్యం దుకాణాలు కేటాయింపునకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆధ్వర్యంలో సోమవారం లక్కీ డ్రా ద్వారా కేటాయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, జనగామ ఏఎస్పి పండరీ చేతన్ నితిన్ ఐపిఎస్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె. అనిత ,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆర్ ప్రవీణ్ , ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, బి. ప్రభావతి, జి.భాస్కరరావు, బి.సంతోష్ రెడ్డి ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి శ్రీ సోమేశ్వరాలయం లో కార్తీక దీపోత్సవం

**పాలకుర్తి అక్టోబర్ 27 / ప్రజా జ్యోతి/** మండల కేంద్రంలోని స్వయంభు



శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహించారు.ఈ దీపోత్సవం లో మహిళలకు తాంబూలం, ప్రసాదం అర్చకులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, సూపరింటెం డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు

**టేకుమట్ల అక్టోబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్ః**
ఆదివాసి ఆరాధ్య దైవం జల్ జమీన్ జంగల్ అనేనినాదంతో ఉద్యమించిన



నేత కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు టేకుమట్ల మండల కేంద్రంలో బహుజన జేఏసీ మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం జల్ జమీన్ జంగల్ అనేనినాదంతో వారిని చైతన్యం చేసి వారి ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు కొమురంభీమ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ,బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి,పద్మశాలి సంఘం మండల నాయకులు బండి రాజేంద్రప్రసాద్, సంగీ.రవి,బచ్చల రామస్వామి,అబ్బెంగుల రాజయ్య,అంబాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గణపురం మండలంలో మంత్రి వాకిటి శ్రీహరి పర్యటన

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 27:** గణపురం మండలంలో నేడు మంగళవారం తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి పర్యటించనున్నారుమంగళవారం ఉదయం మత్స్యశాఖ ఆధ్వర్యంలో గణప సముద్రం సరస్సులో చేప పిల్లలను వేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. మంత్రితో పాటు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి లు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఘనపురం మండల కేంద్రంలోని సంత ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్ తెలిపారు. మంత్రి పర్యటనకు మండలంలోని అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని రాజేందర్ విజ్ఞప్తి చేశారు.



## పీహెచ్ సీలో పూర్తిస్థాయి సిబ్బంది ఏర్పాటుకు కృషి చేస్తాం

**ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి**

**పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చూడాలి**

**వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి**

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్**

**గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 27:** పీహెచ్ సీలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమేనని పూర్తి స్థాయి సిబ్బంది ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని పూర్తి స్థాయి వైద్య సేవలు అందేలా చూడాలని భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. సోమవారం ఆయన గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి నిర్వహణ తదితర విషయాలను ఆస్పత్రి వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీహెచ్ సీలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమేనని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇతర ఆసుపత్రిలో ఉన్న సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ ఓ శ్రీదేవి, వైద్య సిబ్బంది ఉన్నారు.

## అక్కరాజుపల్లిలో పశువుల ఆరోగ్య రక్షణకు ఎఫ్.ఎం.డి టీకా శిబిరం

**తరిగొప్పుల అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :**మండల పరిధిలో అక్కరాజుపల్లి గ్రామం లో పశువుల సంరక్షణ కోసం ఎఫ్ఎం డి టీక శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరం లో బర్రెలు 65 ఆవులు ఎద్దులు దూడలు కలిపి మొత్తం 125 పశువులకు ఉచిత టీకాలు వెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ పశువుల ఆరోగ్య సంరక్షణ తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం అని అన్నారు ఈ కార్యక్రమం లో గోరంతల వీరన్న సుంకరి రాజు రైతులు పాల్గొన్నారు ఓస్ నాగరాజు గోపాలమిత్ర మహేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**- ఏనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ లోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండవ అతి పెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ట ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన ప్రతి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు. ప్రతి విక్రయించిన మూడు నుండి ఐదు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్ కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. రైతుల సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, వడ్లు కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులకు డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు ఏ ఇబ్బందీ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని, వరి, మొక్కజొన్న కేంద్రాలు ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద తేమ యంత్రాలు ఉన్నాయని, రైతుల పొలాల వద్దనే తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం 32298 క్వింటాళ్ల పత్తి మార్కెట్ యార్డ్ కు వచ్చిందని, జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లుల్లో సామర్థ్యం రోజుకు 4980 బెల్లు అని అన్నారు. మద్దతు ధర 8110 రూపాయలు కల్పించడం జరిగిందని, తేమశాతం 8 శాతానికి మించ కూడదని, ఇంటి వద్దనే పత్తి ఆరబెట్టుకుని నాణ్యతగా పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ఆన్లైన్లోనే రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏఈఓ ల ద్వారా చేపట్టి రైతులకు జిన్నింగ్ మిల్లుల వద్ద వేచి ఉండే ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్తిని అమ్ముకునే రైతులు నేరుగా మార్కెట్ కు మిల్లులకు రాకుండా కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఆయా మిల్లులకు కేటాయించిన తేదీల్లో అమ్ముకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 5995779, వాట్సాప్ నెంబర్ 8897281111 కు సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్లో అగ్రిటెక్ ను సందర్శించి వ్యవసాయంలో ఆధునీకరణపై ప్రదర్శించిన వ్యవసాయానికి సంబంధించిన వివిధ రకాలైన యంత్రాలు, పనిముట్లు పరికరాలను పరిశీలించిన మంత్రి వ్యవసాయంలో వినూత్న పద్ధతులను పాటించి సాంకేతికతను వినియోగించుకొనిఅగ్రిటెక్లో ఉన్న యంత్రాలను రైతులు సబ్సిడీ ధరలపై కొనుగోలు చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, సిసిఐ జనరల్ మేనేజర్ మోహిత్ శర్మ, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిసిఓ నీరజ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 27:** రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులో వచ్చే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవములు సంబంధించిన గోడ పత్రికను సోమవారం గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వరస్వామి వారి జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. భక్తి, సేవ, సాంస్కృతిక పరంపరలను ప్రతిబింబించే ఈ జాతర ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జాతర బ్రహ్మోత్సవాలు ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఇప్పటికే రూ.200 లక్షల నిధులు కేటాయించినట్లు, అట్టి అన్ని పనులు పూర్తి కావస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన

- బాలికలు ఉన్నత చదువులు చదవాలి- బాలికల కోసమే కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఏర్పాటు
- పదవ తరగతి పరీక్షలలో జిల్లాను మొదటిస్థానంలో నిలిచేలా కృషి చేయాలి
- పంచాయతీ రాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** బాలికలు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఏర్పాటు ఏర్పాటు చేసి విద్యార్థినిలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని,ప్రతి బాలిక ఉన్నత చదువులు చదవాలని పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని మాధవరావుపల్లిలో 2 కోట్ల 30 లక్షల నిధులతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ తరగతి గదులు,ప్రయోగశాలలను కలెక్టర్ దివాకర,మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..గతంలో బాలికలకు విద్య అవసరం లేదనే సనాత ధర్మం పాటిస్తూ వంటగదులకే పరిమితం చేశారని,నేడు మహిళలు అన్నిరంగాలలో ముందంజలో ఉన్నారని వివరించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి విద్యాబోధన చేశారని,అప్పటి నుండి ఇప్పటి వరకు మహిళలు విద్యను బోధిస్తున్నారని తెలిపారు.బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఉండాలని ఉద్దేశ్యంతో మహాత్మా గాంధీ సతీమణి కస్తూర్బా గాంధీ పేరుతో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి ఒక్కరు ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యం కాదని నేర్చుకున్న పరిజ్ఞానాన్ని పదిమందికి పంచడమే గొప్పవిషయమని అన్నారు.తాను సైతం ప్రభుత్వ హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించానని, ప్రతి బాలిక తమ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రంలో జిల్లాను మొదటిస్థానంలో నిలిచేలా కృషిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మంత్రి సీతక్క ఆదేశాలమేరకు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తిచేశామని,నేడు బాలికలకు నూతన భవనం నిర్మాణంతో తరగతి గదులు, ప్రయోగశాలల అన్ని సమస్యలు తీరిపోయాయని తెలిపారు.విద్యా బోధనలు చేసిన ఉపాధ్యాయురాలు తమ స్వంత పిల్లల లాగానే విద్యను అభ్యసిస్తున్న బాలికలను చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ ఎడ్యుకేషన్ ఇంజనీర్ అరుణ్ కుమార్,డిఈఓసిద్ధార్థరెడ్డి,ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి



**పాలకుర్తి అక్టోబర్ 27 / ప్రజా జ్యోతి/** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ నవంబర్ 1న హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరాశన ప్రదర్శన విజయ వంతం చేయాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇన్చార్జి బోడ సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడి చేసిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని,దాడి జరిగి 20 రోజులు అయిన ఇంతవరకు అరెస్టు చేయలేదని దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన కు ప్రజల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం అగ్రకులాల నాయకులు చీఫ్ జస్టిస్ పై దాడి కాదు యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిని తెలిపారు. ఈ దాడి భారత రాజ్యాంగ మీద దాడి జరుగి నట్టుని ఈ ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని ఢిల్లీ ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు వెంటనే అరెస్టు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెరుపెల్లి యాదగిరి స్వామి మాదిగ, దండు రామచంద్రు మాదిగ జలగం నరేష్ మాదిగ మారపల్లి లింగయ్య, అభిర్ ప్రవీణ్, గడ్డం రాజు వంగాల సురేందర్, గాయల నాగయ్య ఎల్లయ్య, మంద నాగరాజు ధరవత్ వాసు నాయక్, పులి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



**వెంకటాపురం,అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మండల పోలీసుల పట్టుకున్నారని సోమవారం ఏటూర్ నాగారం అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ తెలిపారు.ఆయన కార్యాలయంలో పట్టుబడ్డ వ్యక్తుల అరెస్టును పత్రికలకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ నిషేధిత గంజాయి తీసుకొని ఆరుగురు వ్యక్తులు మూడు మోటార్ సైకిల్ పై భద్రాచలం వైపు నుండి వెంకటాపురం మీదుగా ములుగు ఏరియా వైపు వెళ్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు తన సిబ్బందితో నూగురు గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ రావడం గమనించిన పోలీసులు వారిని ఆపుటకు ప్రయత్నించి ముందున్న మోటార్ సైకిల్ పై వచ్చిన ఇద్దరినీ పట్టుకోగా,అది గమనించిన వెనకాల బైక్ పై వస్తున్న వ్యక్తులు వారి వద్ద ఉన్న బ్యాగులను పడేసి పారిపోవడం జరిగింది.పట్టుబడిన ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా ఇద్దరిదీ పెంకరాయ గ్రామం,మన్నెంకొండ మండలం,మల్కాన్ గిరి జిల్లా,ఒరిస్సా రాష్ట్రం అని తెలిపారు.మీ వద్ద ఉన్న బ్యాగులలో ఏముంది పారిపోయిన వాళ్లు పారేసిన బ్యాగులో ఏముందని ఎస్సై అడగగా మా అందరి దగ్గర గంజాయి ఉందని మమ్మల్ని పట్టుకోవడం గమనించిన వాళ్లు పారిపోయారని తెలిపారు.పారిపోయిన నేరస్థలను పట్టుకోవడం కోసం ఒక టీంను ఏర్పాటు చేశామని తెలిపారు.సమాచారం రాగానే వెంటనే స్పందించి నేరస్థలను పట్టుకున్న వెంకటాపురం పోలీసులను అడిషనల్ ఎస్పీ అభినందించారు.

# కోటగుళ్ళకు... కార్తీక శోభ

- తొలి సోమవారం పోటెత్తిన భక్తులు
- గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి రుద్రాభిషేకం
- స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ
- తులసి, ఉసిరికోటల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు
- శివనామ స్మరణతో మార్మోగిన కోటగుళ్లు



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 28:** కార్తీక మాసం తొలి సోమవారం కోటగుళ్ళకు కొత్త శోభ సంతరించుకుంది.వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు కార్తీక మాసం తొలి సోమవార పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు తులసి ఉసిరి కోటల వద్ద కార్తీకదీపాలను వెలిగించి అనంతరం దీప దానాలు చేశారు.ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు.

## నూతన ఎంపీడీఓ గా నిశాంత్



**మహాముత్తారం,అక్టోబర్ 27. ప్రజాజ్యోతిః**
మండల పరిషత్ అభివృద్ధి నూతన అధికారిగా గ్రూప్ వన్ క్యాడర్ కు చెందిన నిశాంత్ సోమవారం భాద్యతలు చేపట్టారు.నూతనంగా విధులకు హాజరైన ఎంపీడీఓ నిశాంత్ కు కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.

## సేంద్రియ ఎరువులతోనే పంటలు పండించాలి

**మండల వ్యవసాయ అధికారిని బి. శ్రీజ**

**మల్హర్, అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :**సేంద్రీయ ఎరువులతోనే పంటలు పండించాలని వ్యవసాయ అధికారిని బి శ్రీజ అన్నారు. సోమవారం మండలంలోని కుంభంపల్లి, గట్టుపల్లి, వల్లెంకుంట గ్రామాల్లోని పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కూరగాయలు సేంద్రీయంగా పండించాలని అప్పుడే నేల సారవంతంతో పాటు ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. వరి పొలాల్లో సస్యరక్షణ చర్యలను రైతలకు వివరించారు. పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తి అమ్ముకోవడానికి వీలుంటుందని తెలియజేశారు. రైతులకి ఎలాంటి సందేహాలు ఉన్న వారి వారి క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనూష, రైతులు పాల్గొన్నారు.



## మల్లారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రవి సాగర్

**మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో ఎన్నిక**

**మల్హర్, అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్ సూచనతో సోమవారం మల్హర్ రావు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో మండలంలోని మల్లారం గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్లారం యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా రవి సాగర్, ఉపాధ్యక్షులు కటకం సందీప్, ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి సురేష్, కార్యదర్శి మంత్రి దేవేందర్, కోశాధికారిగా తోట పవన్, అధికార ప్రతినిధిగా రేవెల్లి రత్నాకర్, ప్రచార కమిటీ కన్వీనర్ మంత్రి రాజేష్, కార్యవర్గ సభ్యులుగా పలనాటి శరత్, దేవునివేణి శ్రీధర్, కన్నవేణి కుమార్, మంతెన లక్ష్మణ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాజు నాయక్, ఎంపీటీసీ ప్రకాష్ రావు, నాయకులు రూపేష్ రావు, రేవల్లి లింగయ్య, వడ్ల మురళి, రాజేశ్వరరావు, ఐలయ్య, ముంజం శంకర్, లింగన్నపేట శ్రీధర్, సిరి రాజేశం, బలరాం తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 1న ఇందిరాపార్కు వద్ద ధర్నా ను విజయవంతం చేయండి

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్**



**టేకుమట్ల అక్టోబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్ః**
టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఇందిరా పార్క్ వద్ద నవంబర్ 1న విశాలధర్నా ప్రదర్శనను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ల ను ఆవిష్కరించినబీఎస్పీజిల్లాఅధ్యక్షులుపొన్నంబిక్షపతిగౌడ్.అనంతరం వారు మాట్లాడుతూభారతదేశంలో బీసీల సమస్యల తీర్చుటకై పుట్టిన ఏకైక జాతీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని మాన్యవార్ కాన్షిరాం ఢిల్లీ బోట్ క్లబ్ లో 49 రోజులు ధర్నా చేసి దేశంలోని బీసీ లను ఏకం చేసి ఈరోజు అనుభవిస్తున్న బీసీల 27% రిజర్వేషన్లకు కారణం బీఎస్పీ పార్టీ అని మాన్యవార్ కాన్షిరాం పోరాట స్ఫూర్తి అంకితభావం కారణమని సబ్బండ బీసీ సమాజంగుర్తించవలసినఅవసరంఉన్నదనిసమసమాజమహనీయ ులైన మహాత్మ జ్యోతిరావు పూలే ఇ.వి.పెరియార్ రామస్వామినాయకర్.నారాయణ గురు చత్రపతి సాహుజి మహారాజ్ పరమ పూజ్య భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాన్యవార్ కాన్షిరాం ఆలోచన విధానాన్ని ముందుకుతీసుకెళ్తున్న పార్టీ అని గత30 సంవత్సరాల క్రితమే బీసీల సమస్య ఈ దేశ సమస్యనిగుర్తించిన మహనీయుడు కాన్షిరాం ఆనితెలంగాణ సాధన కోసం 36 మంది ఎంపీలతో పార్లమెంట్ లో మద్దతు తెలిపిన పార్టీ బిఎస్పీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం స్థానిక సంస్థఎన్నికలలో 42 శాతం మరియు చట్టసభల్లో బీసీ ల రిజర్వేషన్ పోరాడుతున్న పార్టీ భారతదేశంలో బహుజన్సమాజ్పార్టీమాత్రమేననిసర్దార్ సర్వాయిపాపన్న,చాకలి ఐలమ్మ,దొడ్డి కొమురయ్య,బెల్లి లలితక్క,మారోజు వీరన్న,పోరాటవారసత్వాన్ని వారి యొక్క సామాజిక స్పృహను తెలంగాణరాష్ట్రవ్యాప్తంగాబహుజనభావజాలవ్యాప్తిజరిపితెలంగాణ లో బీసీల హక్కులనుసాధిస్తామని శపథంచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర మాజీ ఈసీ మెంబర్ సంగి రవి, జిల్లా ఇన్చార్జ్ బచ్చుల రామస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్,తాళ్లపల్లి రమేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి(ఆఫీస్)భూపాలపల్లి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పుల్యాల భగత్, సంగి రవివర్మ,అసెంబ్లీ కార్యదర్శి జీడి రాజకొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులకు పత్తి విక్రయించి మోసపోవద్దు

**సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని**

**ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరూకుడు వెంకటయ్య**

**మురిపిరాలలో జిన్నింగ్ మిల్లు లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభము**



**రాయపర్తి అక్టోబర్ 27 ప్రజా జ్యోతిః**
పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మరిపిరాల గ్రామంలో మొట్ట మొదటి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,మైలారం గ్రామంలోని భాగ్యలక్ష్మి జిన్నింగు మిల్లులో సోమవారం ఏర్పాటుచేసిన సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి టెంకాయలు కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మను నరకుడు వెంకటయ్య, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారులను నమ్మి రైతుల మోసపోవద్దని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య సూచించారు,రైతులు తేమ లేకుండా చూసుకొని, నాణ్యమైన పత్తిని తెచ్చి మద్దతు ధర పొందాలని,కొనుగోలులో ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తికొనుగోలు చేస్తుందన్నారు ,పత్తి రైతులు కపాస్ కిసాన్ మొబైల్ యాప్ ద్వారా పంట వివరాలు తెలుసుకోవాలని సూచించారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే దేశంలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అని గుర్తు చేశారు. కార్యక్రమంలోడిఆర్డివో రాంరెడ్డి మరియు డి సి ఎస్ ఓ డి.కిష్టయ్య,డీ ఎం సివిల్ సప్లిస్ సంధ్యారాణి,డీపీఎం దాసు, ఏపీఎం రవీందర్,ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్,మరియు బ్లాక్ అధ్యక్షుడు,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయకు, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## మృతుల కుటుంబాలను పరమార్శించిన మాతృ శ్రీ ఫౌండేషన్ చైర్మన్



**టేకుమట్ల అక్టోబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్ః**
మండలంలోని కుందనపెల్లి గ్రామంలో ఇటీవల మరణించిన చీట్ల లచ్చుమ్మ,గుండ సావిత్రమ్మ వారి చిత్ర పటాలకు పూల మాల వేసినివాళులుఅర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసిన మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతుల శ్రీనివాస్.వారి వెంట కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాదం కొమరయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్,కోశాధికారి శాస్త్రాల కిరణ్,అల్లం ఓదెలు,సీనియర్ నాయకులుపోలుదాసరి రాజేశం,పురుషోత్తం శంకర్,అరకొండరాజయ్య,క్రాంతి,మాడుగులప్రకాష్,అబ్బఅశోక్,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు పార్నంది రాజు,మాడుగుల దిలీప్,చింతలచందు,రమేష్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సుందరీకరణ నా లక్ష్యం

**గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో పరకాల వెనుక బడింది**

**పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**





**పరకాల, అక్టోబర్ 27,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని 1,2,12,13,14 వార్డులలో అధికారులు మరియు స్థానికులతో కలిసి సైడ్ డ్రైనేజ్, పారిశుద్ధ్య,రోడ్డు నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల పట్టణం ముంపుకు గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా అంచలవారిగా నగరాన్ని తలపించేలా సుందరీ కరణ చేసి అభివృద్ధి చేస్తానని అందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. గతంలో వచ్చిన నిధులు సక్రమంగా ఉపయోగించుకోక పోవడం వల్ల నిరుపయోగం అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వ పాలకులు వర్షపు నీరు పారుదల డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయకుండా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తను ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక ప్రత్యేకమైన డి పి ఆర్ వ్యవస్థతో డ్రైనేజీ రోడ్లు తాగునీటి వ్యవస్థను వచ్చే 40 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పూర్తిస్థాయిలో ఉపయోగిస్తున్నామన్నారు. పరకాల పట్టణాన్ని ఆరు జోన్లుగా విభజించి జనన ఆధారంగా వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో ఉపయోగిస్తున్నామన్నారు. 3,4,6 జోన్లో మొదటి ఫేజ్ లో,1,2,5 జోన్లు 2 ఫేస్ లో అభివృద్ధి చేస్తామన్నారు. పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్, ఇండోర్ స్టేడియం అభివృద్ధి, స్విమ్మింగ్ పూల్, ఏర్పాటు చేస్తున్నామన్నారు.



## మహిళా హెడ్మాస్టర్ పై కానిస్టేబుల్ దాడి హేయమైన చర్య

**- దాడిని ఖండించిన టిపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్**




**వరంగల్ సిటీ, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీస్ అని చెపుతూనే ఒక కానిస్టేబుల్ మహిళా హెడ్మాస్టర్ పై దాడి చేయడం ఎంతవరకు సబబని టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్ ప్రశ్నించారు. మహబూబ్ నగర్ జిల్లా రేపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని తప్పుడు ధ్రువపత్రం ఇవ్వాలని బెదిరించగా, రూల్స్ కు విరుద్ధంగా తను ఇవ్వనని చెప్పగా, నిబంధనలు పాటించి అన్యాయాలను అరికట్టాల్సిన కానిస్టేబుల్ అతని స్టేషన్ లోని అనుచరులను తీసుకువచ్చి వారి సమక్షంలో హెచ్ ఎం పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ దాడికి నిరసనగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రంగశాయిపేటలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో సోమవారం నిరసన తెలపడం జరిగింది. అనంతరం అశోక్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలిపై దాడి చేసిన కానిస్టేబుల్ ను తీవ్రంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు ఇకముందు పునరావృతం కాకుండా నిందితులపై అధికారులు తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో ఉపాధ్యాయులు పి వీరాచారి, సి హెచ్ ప్రవీణ్ కుమార్, టి సునీల్ కుమార్, ఎన్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగల్లులో ఎగ్ కార్ట్ పంపిణీ

**- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బిజెపి నాయకులు కర్నె రవీందర్**



**పర్వతగిరి, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో రామగోని రాజేశ్వరి రాజు దంపతులకు జీవనోపాధి కోసం నెక్ ఉమ్మడి వరంగల్ జిల్లా జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సహకారంతో ఎగ్ కార్ట్ పంపిణీ చేశారు. ప్రదీప్ రావు ఆదేశాలతో బిజెపి జిల్లా నాయకులు కర్నె రవీందర్ ఇట్టి ఎగ్ కార్ట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కర్ణ రవీందర్ మాట్లాడుతూ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సహకారంతో ఇప్పటివరకు సుమారు 750 కుటుంబాలకు జీవన ఉపాధి కోసం ఎగ్ కార్ట్ లను అందించడం జరిగిందని తెలిపారు. చిన్న చిన్న హెూటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ నడుపుకునే నిరుపేదలకు నెక్ తరుపున ఉపాధి కల్పిస్తానని ప్రదీప్ రావు తెలిపారని అన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు తొర్రి లక్ష్మణ్, వక్కల రాజు, నరసింహా, పెండ్యాల సత్యనారాయణ, కుమారస్వామి, యాకూబ్, శ్రీను, హరి రమేష్, కరుణాకర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులు ఉన్న చెట్లు తొలగింపు



**శాయంపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి :** మండలంలోని సూరంపేట మరియు మందరిపేట గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగి రోడ్డును కమ్మేసాయి, ముందు జాగ్రత్తగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజల భద్రతని దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎస్సై పరమేశ్వర్ రోడ్డుకు ఇరువైపులు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. దీంతో వాహనదారులు గ్రామస్తులు పోలీసు వారికి అభినందనలు తెలిపారు.

## సాధనపల్లి గ్రామంలో పశువైద్య శిబిరం



**శాయంపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి :** మండలంలోని సాధనపల్లి గ్రామంలో ఉన్నటువంటి పశువులకు స్థానిక పశువైద్యాధికారి సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 125 తెల్లజాతి పశువులకు 80 నల్ల జాతి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రజ్వాల్ సంస్థ ప్రాజెక్టు యూనిట్ మేనేజర్ మానస మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేయించి మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, వి ఎల్ వో రవి, సదానందం, రైతులు నవయుగ సొసైటి డైరెక్టర్ జంగ సమ్మయ్య,ప్రజ్వాల్ ప్రతినిధి రవిచందర్, శ్రీనివాస్, హరిచంద్రు,సాంబయ్య, శ్రీను, రాజు, దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో గా సాయి పవన్



**పలిమెల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల నూతన ఎంపీడీవో గా సాయి పవన్ బాధ్యతలను సోమవారం రోజున స్వీకరించారు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ లో భాగంగా ఎంపికై తొలుత పలిమెల మండలానికి ఎంపీడీవో గా సాయి పవన్ నియామకం కావడంతో సోమవారం రోజున మండల ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రస్తుత ఇన్చార్జి ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి తోపాటు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి ఎక్కడ ఉన్న ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలి

**ఎస్ ఈ గౌతమ్ రెడ్డి**



**రాయపర్తి అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:** ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని ఎక్కడ ఉన్న ప్రజాలకు సేవ చేయడమే లక్ష్యము గా పనిచేయాలని, ప్రజల మన్ననలను ఉండాలని ఎస్ ఇ గౌతమ్ రెడ్డి అన్నారు. సోమవారంఇటీవల బదిలీ వెళ్లినందుకుగాను ఈ యొక్క ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ వేదిక కు ముఖ్య అతిథిగా వరంగల్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి వరంగల్ రూరల్ ఇంచార్జ్ డి. ఈ ఆనందం టౌన్ డి . ఈ మల్లికార్జున్ నర్సంపేట డి .ఈ తిరుపతి ఎస్ ఈ వో సంజీవరావు చేతుల మీదుగా సన్మాన గ్రహీత వరంగల్ రూరల్ డివిజన్ డి. ఈ. బిక్షపతి ఇటీవల సిరిసిల్ల చెస్ బదిలీపై వెళ్లడంవల్ల సన్మానించడం జరిగింది.యొక్క కార్యక్రమానికి వర్ధన్నపేట ఏ.డి నటరాజ్ కాపుల కనపర్తి ఏ.డి రవి నాయక్ పర్వతగిరి ఏ.డి తిరుపతి మరియు ఏ డి ఈ చంద్రమౌళి వర్ధన్నపేట ఏ ఏ వో శ్రీనివాస్ రెడ్డి ఏ ఈ, లు తరుణ్, రవళి ,రచన, శ్రీనిధి, కర్ణాకర్, శివకుమార్, మరియుతిరుపతి రెడ్డి,నిఖిల్,మధుసూదన్, రవి మరియు సబ్ ఇంజనీర్స్ కీర్తన అభినా, సబిత, తాజుద్దీన్, శివ, ఫరీహిన్ కీర్తన, మమత, క్రాంతి, రాజేష్,మరియు,జే ఏ వో, లు ఆల్ అసోసియేషన్స్ మెంబర్స్ ప్రెసిడెంట్ సెక్రటరీలు, మరియు కాంట్రాక్టర్లు డివిజన్ ఎంప్లాయిస్ సిబ్బంది ఈ యొక్క ఎస్సీ అసోసియేషన్ రూరల్ డివిజన్ అధ్యక్షులు బడిదపురం వెంకన్న,సెక్రెటరీ, దామోదర్ డి ఈ నీ సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ పై దుష్ప్రచారాన్ని ఆపాలి

**ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి**

**త్వరలో హన్మకొండలో ఓసి సింహగర్జన సమరభేరి**

**రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు గోపు జై పాల్ రెడ్డి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27,(ప్రజా జ్యోతి):** ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న రాజ్యాంగ బద్దంగా ఎర్పడ్డ ఈడబ్లూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం కొన్ని దుష్ట శక్తులు అసత్యపు ప్రచారాలను చేస్తూ ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ చేస్తున్న కుట్రలను సాగనివ్వబోమని సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్య క్షులు గోపు జైపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. పరకాల పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్యుల సమావేశంలో గోపు జై పాల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని కులాలకు రాజ్యాంగ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఏడున్నర దశాబ్దాలకు పైగా అమలు చేస్తున్నాయనీ, దీంతో స్వార్థ ఓటు బ్యాంకు రాజకీయ ఫలితంగా ప్రతిభగల ఓసి లకు విద్యా ఉద్యోగాల్లో78ఏళ్లుగా తీవ్రంగా నష్టం జరగడంతో, ఏళ్ల తరబడి ఓసి సంఘాల చేసిన అలుపెరుగని సుదీర్ఘ పోరాటాల ఫలితంగా రాజ్యాంగ సవరణ ద్వారా ఓసి పేదలకు కేంద్రం 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కొన్నేళ్ల క్రితం కల్పించిందన్నారు. ఇట్టి రిజర్వేషన్లపటిష్టంగా అమలుచేయుటకు చట్ట బద్దతగల జాతీయ ఈడబ్ల్యూఎస్ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని జై పాల్ రెడ్డి డిమాండ్ చేశారు. తాము ఏరాజకీయ పార్టీలకు ఏ కులాలకు ఏ మతాలకు వ్యతిరేకం కాదని అన్ని కులాల జనాభా దామాషా ప్రకారం ఆర్థిక స్థితి గతుల ఆధారంగా అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలన్నదే తమ ఓసి సంఘాల సమాఖ్య ధ్యేయమన్నారు.జనాభా దామాషా ప్రకారం ఓసి 20 శాతం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఈడబ్ల్యూఎస్ ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ఓసి పేదలకు వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్ తో నవంబర్ 4 న ఇందిరా పార్క్ దగ్గర రెడ్డి సంఘాల ధర్నాను విజయ వంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, రాష్ట్ర కో ఆర్డినేటర్ మాడుగుల పాపి రెడ్డి, గంకిడి ప్రభాకర్ రెడ్డి, పింగిలి సురేందర్ రెడ్డి, ఊర రవీందర్ రెడ్డి, పోచంపల్లి శివా రెడ్డి, అల్లెం ప్రతాప్ రెడ్డి, పి ప్రతాప్ రెడ్డి, పోచం పల్లి రాజీ రెడ్డి, పోరెడ్డి వాసు దేవ రెడ్డి, చనుమళ్ల సమ్మి రెడ్డి, మన్నెం ఇంద్రా రెడ్డి, దూదిపాల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్

**ఎల్కతుర్తి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):**తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావు తమ్ముడు వరికెల సునీత, రాజు, దంపతుల కుమార్తె చిరంజీవి రక్షిత సారీ ఫంక్షన్ మరియు కుమారుడు శ్రీ హర్షవర్దన్ దోతి కట్టు కార్యక్రమానికి హాజరై



చిన్నారులను ఆశీర్వదించిన ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సురావు బాపురావు, నాగూర్ల నరేష్, కోడెపాక సారయ్య, జింక జువ్వ రాజు, తలగంప స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి

**_ అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి**

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**హనుమకొండ, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి హనుమకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ , అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,, రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజోన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,,తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని మంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజోన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని అన్నారు. వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పత్తి, వరి పండించిన రైతులు తమ పంట ఉత్పత్తులను ఆరబెట్టుకోవాలని మంత్రి సూచించారు. 12% కంటే ఎక్కువ తేమ ఉంటే సిసిఐ కేంద్రంలో పత్తి కొనుగోలు చేయరని అన్నారు. మన రైతులకు నష్టం కల్గవద్దని వీలైనంతవరకు పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,, ధాన్యం, పత్తి, మొక్కజోన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందని అన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉదృతంగా జరుగనుందని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు ఏపి లో వస్తున్న తుపాన్ ప్రభావం మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలపై అధికంగా పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టం కాకుండా జాగ్రత్తపడాలని సీఎస్ సూచించారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా ప్రస్తుతం పత్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల అప్ డేట్ మొబైల్ నెంబర్ వివరాలు సేకరించి షెడ్యూల్ ప్రకారం పత్తి కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.కపాస్ కిసాన్ యాప్ లో కౌలు రైతుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారుల లాగిన్ లో అవకాశం కల్పించామని అన్నారు. పతి పంట పండించిన కౌలు రైతులు తమ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలని సిఎస్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ. మేన శ్రీను, డి.సి.ఓ. సంజీవరెడ్డి, డి.ఏ.ఓ. రవీంద్ర సింగ్ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు

**67 మద్యం షాపులకు డ్రా తీసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




**హనుమకొండ 27 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోని 67 మద్యం షాపులకు లాటరీ డ్రా ను సోమవారం తీశారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు మద్యం షాపుల కేటాయింపునకు సంబంధించి లాటరీ డ్రాను తీసేందుకు ఏర్పాట్లు చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హాజరై డ్రా తీశారు. 67 మద్యం షాపులకు గాను 3175 దరఖాస్తులు రాగా లాటరీ పద్ధతిన డ్రాను తీశారు. ఒక్కో మద్యం దుకాణానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ డ్రా తీసి సంబంధిత నెంబర్ ను ప్రకటించారు. మద్యం షాపుల కేటాయింపునకు సంబంధించి లాటరీ పద్ధతిన డ్రా లో కేటాయించబడిన అభ్యర్థికి కేటాయింపు పత్రం ఎక్సైజ్ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ సిఐలు,ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి గారి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి

## నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి



**ధర్మసాగర్, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిజెఐ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధిగంగారాపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ .అనుభంద సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ, ఎంఎస్పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ లు మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి మీద జరిగిన దాడి ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి ఇది ఈ దాడి న్యాయ వ్యవస్థ భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై మరియు దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటామని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ కేసును సుమోటాగా తీసుకొని దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు .నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు ధర్మసాగర్ మండలనుండి ప్రతి గ్రామ నుండి బస్సులను ఏర్పాటు చేసుకొని అధిక సంఖ్యలో జనం తరలివచ్చి హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ,వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి మట్టెడ బాలస్వామి, ఎంఎస్ పి మండల నాయకులు పోలుమారి బాబు,చిలక రాజు, చింత తిలక్, గాదె భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సంబురాలు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):** ఎంతో ప్రతిష్టాత్మకంగా, హోరాహోరీగా జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో టీయుడబ్ల్యూజే మద్దతుతో పోటీ చేసిన ఫ్రెండ్స్ ప్యానెల్ అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించింది. దీంతో హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు సంబురాలు జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని హైదరాబాద్ లో ఐజేయూ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఐజేయూ ఘన విజయానికి ఎంతో కృషి చేసి ప్యానల్ ను గెలిపించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో విషసర్పాలన్నీ ఏకమై, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, చారిత్రాత్మక తీర్పుతో చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పిన ఫ్రెండ్స్ ప్యానెల్.

# ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ 27 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవిస్తూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి వినతులను స్వీకరిస్తూ సమస్యలపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 112 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్వో వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



# కార్తీక దీపోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు



**హనుమకొండ 27 అక్టోబర్ (ప్రజాజ్యోతి):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో కార్తీక మాసము మొదటి సోమవారమును పురస్కరించుకొని దేవాలయములో శ్రీ భద్రేశ్వరస్వామి వారికి అభిషేకములు నిర్వహించిన తదువరి లక్ష పుష్పార్చన నిర్వహించారు. సాయంకాలం కార్తీక దీపోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయుట జరిగినది. ఈ దీపోత్సవంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం దీపోత్సవంలో పాల్గొన్న ముత్తయిదువలకు శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల ప్రకారముగా వాయినాలు ఇవ్వడం జరిగినది. ఈ దీపోత్సవం కార్యక్రమాన్ని దేవాలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత మొదటి దీపాన్ని వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త తానువునూరి వీరన్న, దేవాలయ సిబ్బంది మరియు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యులు మరియు అనేక మంది భక్తులు పాల్గొన్నారు. అని భద్రకాళీ దేవస్థానం, వరంగల్ కార్య నిర్వహణాధికారి,సహాయ కమీషనర్,రామల సునీత తెలియజేశారు.

# చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించిన జి.ఎస్.ఆర్,

**శాయంపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు మత్స్యశాఖ నుండి



మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపల పెంపకానికి, మత్స్యకారుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.చేపల సంచార వాహనం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాజా చేపలను తక్కువ ధరలకు ప్రజలకు అందించడంతో పాటు, స్థానిక మత్స్యకారులకు స్థిరమైన ఆదాయ వనరులు లభిస్తాయని అన్నారు. మత్స్యరంగం అభివృద్ధి చెందితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేపల సాగుకు అవసరమైన సౌకర్యాలు, మేతలు, మార్కెట్లు, మరియు రవాణా సదుపాయాలను మెరుగుపరచడానికి కృషి చేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, చిన్నం రవి రేణిగుంట్ల సదయ్య, కట్టయ్య, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన నాగుర్ల

**పరకాల, అక్టోబర్ 27,(ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ



మండలం నరసక్కపల్లి గ్రామానికి చెందిన వారికెల సునీత. రాజు కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ. మరియు వారి కుమారుడు హర్షవర్ధన్ దోతి కట్టించుట కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషనర్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, అరె సంక్షేమ సంఘం హనుమకొండ మాజీ అధ్యక్షులు శివాజీ, రైతు సంఘం అనుమకొండ జిల్లా అధ్యక్షులు హేంగె భాస్కర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నాగుర్ల సంతోష్, రైతు సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు వారికేల కిషన్ రావు, భాస్కర్, ధర్మారావు , వారికెల దేవా రావు, సూరవు బాబురావు, రాజయ్య , స్వామి, విజయ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ సీజన్ నుండి మద్దతు ధరతో పాటే బోనస్ కూడా రైతుల ఖాతాలలో జమ

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ధర్మసాగర్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** ఈ సీజన్ నుండి మద్దతు ధరతో పాటే బోనస్ కూడా రైతుల ఖాతాలలో జమ అవుతుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. సోమవారం ధర్మసాగర్ మండలం ముప్పారం, వేలేరు మండలం పీచర గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. తూకం విషయంలో, తేమ విషయంలో రైతులను మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే ఉపేక్షించవద్దని కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరించారు. రైతులు తేమ 17శాతం లోపు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఐకేపీ నిర్వాహకులు బస్తా 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్లినింగ్ మిషన్, మయిస్చర్ మిషన్, త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కల్లానికి వచ్చిన ధన్యంలో ఒక్క గింజ కూడా తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. వాతావరణం అనుకూలంగా ఉండడం లేదని కావున రైతులు కూడా అప్రమతంగా ఉండాలని సూచించారు. మహిళలకు ఉపాధి కల్పించాలి, మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోతె మిల్లర్లు కనీసం 2వేలు కూడా పెట్టరని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. గత ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని, ప్రజల సంక్షేమన్ని పట్టించుకోలేదని అన్నారు. గతంలో నియోజకవర్గం పేరు చెప్పుకోవడానికే సిగ్గు పడాల్సిన పరిస్థితి ఉండేది, కానీ నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండా పనిచేస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ, సివిల్ సప్లై డిఎం, అగ్రికల్చర్ ఎడి, తహసీల్దార్, ఎంపిడివో, ఏఈవో, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రేశ్వర స్వామి దేవాలయంలో మహిళా భక్తులకు దీపప్రదాన కార్యక్రమం

**హనుమకొండ అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో సాయంత్రం భక్తిశ్రద్ధలతో దీపప్రదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ ఆదేశాల మేరకు మహిళా భక్తులకు ఉచితంగా దీప ప్రమిదలు, వత్తులు, నువ్వుల నూనె పంపిణీ చేయడం జరిగింది. రంగవెళ్ళిలో దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించిన మహిళా భక్తులకు దేవస్థానం వర్గాల వారు తమలపాకులు, పీటీ వక్కలు, అరటి పండ్లు, వాయినదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, సిబ్బంది మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## రుద్రేశ్వర ఆలయంలో ఘనంగా కార్తీక సోమవారము ప్రథమ పూజలు



**హనుమకొండ 27 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** శ్రీ రుద్రేశ్వర స్వామి 1000 స్తంభముల దేవాలయంలో కార్తీకమాసం ప్రథమ సోమవారం ఉదయము 4:30 నిమిషాలకు మంగళ వాయిద్య సేవ సుప్రభాత సేవ ఉత్తిష్ట గణపతికి ఆరాధన రుద్రేశ్వర స్వామికి పాశుపత ఏకాదశ అనుద్రాభిషేకము నిర్వర్తించి భక్తుల కోరికలు నెరవేరాలని వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని నమ్మక చమకాదులతో రుద్ర అధ్యాయములతో రుద్రాభిషేకము 200 మంది పరమశివ భక్తులచే నిర్వహించబడింది మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించి కార్తీక ప్రథమ సోమవారము వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు పూజా కార్యక్రమాలలో కేంద్ర పురావస్తు శాఖ ఆల్ ఇండియా డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రాష్ట్ర శాఖ సూపరిండెంట్ నిహాల్దాస్ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ కృష్ణ చైతన్య జోగులాంబ దేవాలయం కన్సర్వేటర్ అసిస్టెంట్ మల్లేశం వరంగల్ కేంద్ర పురావస్తు శాఖ కన్జర్వేటర్ అసిస్టెంట్ దేవాలయాన్ని సందర్శించి ఆలయ ప్రాంగణం ఆలయం పరిశీలించి ఇలాంటి దేవాలయం కల ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప దేవాలయ గారి కలను కొట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప కార్యం అని, ఇంకా దేవాలయ ప్రాంగణంలో గార్డెన్ సెంటర్ లైటింగ్ సిస్టం భూగర్భ డ్రైనేజీలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు తదనంతరం గర్భాలయంలోని రుద్రేశ్వరునికి పంచామృత అభిషేకం నిర్వహించారు ఈ సందర్భంలో చిత్తూరు జిల్లాకి సంబంధించిన వెన్నెల పెల్లి మఠాధిపతి శ్రీ శ్రీ కృపానంద మహేశ్వర స్వామి పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఓం నమశ్శివాయ అనేది పంచాక్షరి మహామంత్రం యజుర్వేదంలోని నాలుగో ఖండంలో వృద్ధాప్యం ఉంది రుద్రాధ్యాయము మధ్యలో అస్తమానువాగం వస్తుంది అస్తమానువాకం చివర పాదములో నమఃశివాయ అనే పదాన్ని పెట్టారు ఈ నమశ్శివాయ అనే ముందు వయస్కరాయచాని బహిష్కరాజ అంటే గురువు గృహప్రవేశం లో పంచాక్షరిని పొందాలి వీరశైవుడు శుభకారకులైన బస్మాన్ని రుద్రాక్షలను ధరించి పవిత్రమైన తూర్పుకు గాని ఉత్తర ముఖంగా గాని కూర్చోవాలి ధవళ వస్త్రం కప్పిన దర్భాసనం పై కూర్చుని ఊపిరి పీల్చుకోవడం పూరక ఊపిరి వదలడం కుంభక రేచక రూపమైన ప్రాణాయామం చేయాలి ఆ రకంగా ప్రాణశక్తి పొంది శ్రీ శివదేవుని ధ్యానించి పరమశివతత్వాన్ని బోధించే శివ పంచాక్షరి మంత్రం జపించాలి శివ తత్వము నిస్వార్ధతత్వం శివుడులోని భోళాతనం కలగలిసిన పరిపూర్ణ స్థితిలో మనసు శరీర ధర్మాలనుంచి విడిపడి ఆ సర్వేశ్వరుని పాదాల చెంత చేరాలి ముక్తిని ప్రసాదించమని వేడుకోవాలి. ఇదే పంచాక్షరి మంత్ర ముఖ్య అర్ధమని వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు భక్తులు ఆలయ కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ ఆలయ వేద పండితులు గంగు మణికంఠ శర్మ అర్చకులు ప్రణవ్ సందీప్ ఆలయ సిబ్బంది మధుకర్ రామకృష్ణ సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లు ప్రారంభం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ 27 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 161 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ప్రస్తుతం 51 కొనుగోలు నడుస్తున్నాయని అన్నారు. మిగతా 110 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోను గన్నీ సంచులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తేమశాతం కొలిచే మీటర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, ఇతర సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. వరి దాన్యంలో తేమ 17 శాతం కంటే తక్కువగా ఉండాలన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 2389, కామన్ గ్రేడ్ కు రూ. 2369 ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సన్న రకం వరి దాన్యానికి ప్రభుత్వం రూ. 500 అదనంగా చెల్లిస్తుందన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అంశాలపై కంట్రోల్ రూమ్ నంబర్ 7330751364 ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో మొక్కజొన్న కొనుగోలుకు ఐనవోలు, ఎల్కతుర్తి లో కేంద్రాలను ఏర్పాటు చేసామని, వేలేరు, కమలాపూర్ లోని వ్యవసాయ మార్కెట్, ధర్మసాగర్, వంగ పహాడ్ లలో త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మొక్కజొన్న లో 14% తేమ ఉన్న వాటికి క్వింటాకు రూ. 2400 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పత్తి కొనుగోలుకు జిల్లాలో 2025-26 సంవత్సరానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదన మేరకు పరకాల లోని జిఎం రెడ్డి కాటన్ ఇండస్ట్రీస్, ధనలక్ష్మి కాటన్ మిల్, ఆత్మకూరులోని శ్రీ హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్, వరంగల్ లోని శ్రీకృష్ణ కాటేక్స్ జిన్నింగ్ మిల్లు ద్వారా పత్తిని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పత్తిలో 8 శాతం ఉన్నట్లయితే రూ. 8110, 9 శాతం తేమ ఉంటే రూ. 8029, 10 శాతం తేమ ఉంటే రూ. 7948, 11 శాతం తేమ ఉన్నట్లయితే రూ. 7867, 12 శాతం తేమ ఉన్న పత్తికి రూ. 7786 చెల్లిస్తారని తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రైతులకు సూచించారు.

# ముద్ర లోను పేరుతో బురిడీ - సైబర్ క్రైమ్ ఉచ్చులో యువకుడు

**20 లక్షల లోను పేరుతో సైబర్ క్రైమ్, 2,28,500 రూ. లు లాగిన నేరస్తులు**

**కేసు నమోదు చేసిన పోలీసులు**






**ఆత్మకూరు, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):**
ముద్ర లోను మంజూరి అయ్యిందని సైబర్ నేరగాళ్ళు ఓ యువకున్ని నమ్మించి మోసం చేశారు.

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామానికి చెందిన దుడ్డు శ్రీనివాస్ కు ముద్ర ఫైనాన్స్ ఆఫీస్ నుండి ఈ నెల 24 వ తేదీన ఫోన్ వచ్చింది. 20 లక్షలు లోను మంజూరి అయ్యింది, ఒక బ్లాంక్ చెక్ ఫోటో పెడితే లోను అమౌంట్ అకౌంట్ కి పంపిస్తామంటూ సైబర్ నేరాగాల్లు నమ్మించారు. ముందుగా 14 శాతం అమౌంట్ 2,80,000/- అడ్వాన్స్ నగదు చెల్లిస్తే లోన్ రిలీజ్ చేస్తామని చెప్పారు. ఇది నమ్మిన శ్రీనివాస్ తన స్నేహితులకు చెందిన వివిధ అకౌంట్స్ నుండి 2,28,500/- పంపించాడు.

ఆ తరువాత మళ్ళీ ఒక కొత్త వ్యక్తి ఫోన్ చేసి ముద్ర మేనేజర్ మాట్లాడుతున్నట్టు చెప్పటంతో శ్రీనివాస్ కు అనుమానం వచ్చింది. వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్ 1930 లో ఫిర్యాదు చేసి ఆన్లైన్ లో కేసు నమోదు చేయించాడు. తిరిగి ఆత్మకూరు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో 61 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 19,గృహ నిర్మాణ శాఖకు 10 పెన్షన్ 05,ఉపాధి కల్పనకు 04,ఇతర ఇతరశాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.కాగా వచ్చిన దరఖాస్తులను వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,జిల్లా స్థాయి అధికారులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ బెన్న లోమ్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :**
వివిధ సమస్యల పై ప్రజలు ఇచ్చే ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బెన్నలోమ్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తులలో ఎలాంటి పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ట్రైనింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తేజస్విని, ఆర్డిఓ గోపిరామ్, డిఆర్డిఓ వసంత, కలెక్టరేట్ ఏవో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు



# స్వంత ఇంటి కళకి విద్యుత్ తీగల అడ్డంకి

**ప్రజావాణిలో కలెక్టర్ కి మొర పెట్టుకున్న లబ్దిదారులు**

**న్యాయం చేయాలని లబ్ధిదారుల వేడుకోలు**



**పలిమెల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి విద్యుత్ తీగలు అడ్డంకిగా మారడంతో ప్రజావాణి లో కలెక్టర్ కి సోమవారం రోజున లబ్ధిదారులు మొర పెట్టుకున్నారు. మండలంలోని పంకెన గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న విషయం విధితమే ఇందులో భాగంగా సొంత ఇంటి కళ ని సహకారం చేసుకుందామని లబ్ధిదారులైన పెద్ద సూర్య అనే మహిళ ఇల్లు నిర్మిస్తుండగా బేస్మెంట్ పూర్తి అయి పిల్లర్లు నిర్మిద్దాం అనే సమయంలో విద్యుత్ తీగలు అడ్డంగిగా మారడంతో బాధిత మహిళ గ్రామ పెద్దల సహాయం తో ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి కి ఇంటి నిర్మాణంలో విద్యుత్ తీగల సమస్యగా మారాయని రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి లో ఉన్నామని విద్యుత్ అధికారులతో కలిసి మా సమస్యను పరిష్కరించాలని బాధిత మహిళ కోరడం జరిగింది.

# తెలుగు మాతృశ్రీ సేవా పురస్కారం అవార్డు అందుకున్న కవి మాన్యపు భుజేందర్



**పాలకుర్తి అక్టోబర్ 27/ ప్రజా జ్యోతి**
తెలుగు కళా రత్నాలు సంస్కృతిక సేవా సంస్థ తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం జానపద జాతీయ తెలుగు కవి సమ్మేళనం తెలుగు మాతృశ్రీ సేవా పురస్కారం కార్యక్రమంలో మండలంలోని బొమ్మెర పోతన గ్రామానికి చెందిన కవి మాన్యపు విజేందర్ పాల్గొని కవిత గానము చేసి తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తూ మన తెలుగు సంస్కృతిని సేవలు అందిస్తూ తెలుగు తేజ్ మై వెలుగుతున్న సాహిత్యం అమూల్యమైన సేవలు అందిస్తున్న మాతృశ్రీ సేవా పురస్కారం అవార్డు ఆత్మీయ జ్ఞాపిక ప్రశంస పత్రం శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించరని సోమవారం భుజంగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు డాక్టర్ యూవీ రత్నం, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ధనాషి ఉషారాణి, జాతీయ అధ్యక్షురాలు తెలుగు రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తాంబూరి దయాకర్ రెడ్డి, చైర్మన్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విడిఎస్ ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకురాలు కొర్లపాటి అన్నపూర్ణ, అక్షిత్యా మీడియా సీఈవో నతారీ రంజిత్, మనమే సాక్ష్యం సీఈఓ కనకపుడి నాగార్జున, లెనిన్ శ్రీనివాస్, చేబ్రోలు రామకోటేశ్వరరావు, నక్క కుమారస్వామి, తెలంగాణ ఉద్యమకారుల పూర్వం ఖమ్మం జిల్లా అధ్యక్షులు వివిధ రాష్ట్రాల కవులు కళాకారులు జానపద గాయకులు తదితరులు పాల్గొన్నారు.